# నంద్యాలలో విజయవంతమైన క్యాన్సర్ వైద్య సదస్సు..!

**ఐఎంఏ నంద్యాల, ఉదయానంద కార్కి నోస్ క్యాన్సర్ ఆస్పత్రి, నంద్యాల గైనకాలజీ సొసైటీ,అమెరికన్ పెథాలజీ ఇన్స్టిట్యూట్ ల సంయుక్త నిర్వహణ.**

**ప్రాథమిక దశలో గుర్తిస్తే క్యాన్సర్ నయం చేయవచ్చు: డాక్టర్ సి.ఎస్.కె. ప్రకాష్, కర్నూలు ప్రభుత్వ క్యాన్సర్ కేంద్ర డైరెక్టర్.**

**వైద్యులు వైద్య విద్యా సదస్సులకు హాజరై ఆధునిక పరిజ్ఞానం పెంచుకోవాలి: డాక్టర్ రవి కృష్ణ, ఐఎంఏ రాష్ట్ర మాజీ అధ్యక్షులు.**




జ్యోతి ప్రజ్వలన చేసి సదస్సు ప్రారంభిస్తున్న కర్నూల్ క్యాన్సర్ కేంద్ర డైరెక్టర్ డాక్టర్ ప్రకాష్ .



సదస్సులో ప్రసంగిస్తున్న డాక్టర్ ప్రకాష్



సదస్సులో ప్రసంగిస్తున్న డాక్టర్ రవికృష్ణ

**ఆంధ్ర ప్రగతి నంద్యాల ఆగస్టు 10:**
ఉదయానంద ఆసుపత్రి అయిదవ వార్షికోత్సవం సందర్భంగా ఉదయానంద కార్కి నోస్ క్యాన్సర్ ఆసుపత్రి నిర్వహణలో, ఐఎంఏ నంద్యాల, నంద్యాల గైనకాలజీ సొసైటీ, హైదరాబాద్ అమెరికన్ పెథాలజీ ఇన్స్టిట్యూట్ ల సంయుక్త ఆధ్వర్యంలో ఆదివారం ఉదయానంద క్యాన్సర్ ఆసుపత్రి సమావేశ మందిరంలో "గర్భాశయ క్యాన్సర్ చికిత్స: ఆధునిక వైద్య విధానాలు " అంశంపై నిర్వహించిన వైద్య సదస్సు విజయవంతమైంది.

ఈ సందర్భంగా ఐఎంఏ నంద్యాల అధ్యక్షులు డాక్టర్ మధుసూదనరావు అధ్యక్షతన జరిగిన ప్రారంభోత్సవ కార్యక్రమంలో కర్నూలు లోని రాష్ట్ర ప్రభుత్వ క్యాన్సర్ కేంద్ర డైరెక్టర్ డాక్టర్ సీ.ఎస్.కె. ప్రకాష్ ముఖ్యఅతిథిగా, గౌరవ అతిథులుగా ఐఎంఏ రాష్ట్ర మాజీ అధ్యక్షులు డాక్టర్ రవి కృష్ణ ,ఆంధ్రప్రదేశ్ మెడికల్ కౌన్సిల్ అధికార పరిశీలకులు డాక్టర్ మధుసూదన రెడ్డి పాల్గొని జ్యోతి ప్రజ్వలన చేసి సదస్సు ప్రారంభించారు.

ఈ సందర్భంగా కర్నూలు రాష్ట్రస్థాయి క్యాన్సర్ కేంద్ర డైరెక్టర్ డాక్టర్ ప్రకాష్ మాట్లాడుతూ ప్రాథమిక దశలో క్యాన్సర్ ను గుర్తించగలిగితే, ఔషధాలు,శస్త్ర చికిత్స,రేడియేషన్ విధానాలతో నయం చేయవచ్చని అన్నారు.
ప్రాథమిక దశలో గుర్తించడానికి విస్తృత స్థాయిలో స్క్రీనింగ్ పరీక్షలు నిర్వహించడం అవసరమన్నారు. ప్రభుత్వం గ్రామీణ స్థాయి నుండి క్యాన్సర్ స్క్రీనింగ్ క్యాంపులు ప్రారంభించిందని చెప్పారు. కర్నూలులో అత్యంత ఖరీదైన పరికరాలతో, వసతులతో క్యాన్సర్ ఆసుపత్రిని ప్రభుత్వం ఏర్పాటు చేసిందన్నారు.
డాక్టర్ రవి కృష్ణ మాట్లాడుతూ వైద్యులు నిరంతర వైద్య విద్యా సదస్సులకు హాజరై ఆధునిక వైద్య పరిణామాలు తెలుసుకోవాలని తద్వారా ప్రజలకు మెరుగైన వైద్యం, సరైన సమయంలో అందించే అవకాశం ఉంటుందని అన్నారు. ఏపీ మెడికల్ కౌన్సిల్ పరిశీలకులు డాక్టర్ మధుసూదన రెడ్డి మాట్లాడుతూ వైద్యులు ఐదు సంవత్సరాలకు ఒకసారి తమ మెడికల్ కౌన్సిల్ రిజిస్ట్రేషన్ రెన్యువల్ చేయించుకోవడం తప్పనిసరని,ఆ సమయంలో వైద్య విద్యా సదస్సులకు హాజరైనట్టుగా సంవత్సరానికి ఆరు పాయింట్లు చొప్పున ఐదు సంవత్సరాలకు 30 పాయింట్లు కలిగి ఉండడం అవసరం అన్నారు. రిజిస్ట్రేషన్ రెన్యువల్ చేసుకోకుండా వైద్య చికిత్సలు చేయడం చట్ట వ్యతిరేకమన్నారు.
ఉదయానంద ఆసుపత్రి నిర్వాహకులు డాక్టర్ భార్గవ్ రెడ్డి మాట్లాడుతూ నంద్యాల ఉదయానంద కార్కి నోస్ క్యాన్సర్ ఆసుపత్రి లో అన్ని రకాల అత్యాధునిక క్యాన్సర్ శస్త్ర చికిత్స వసతులను ఏర్పాటు చేశామని, అన్ని విభాగాలకు అనుభవజ్ఞులైన వైద్య నిపుణులు ఆసుపత్రిలో సేవలందిస్తున్నారని అన్నారు.ఎన్టీఆర్ ఆరోగ్యశ్రీ ద్వారా పేదలకు ఉచిత చికిత్సలు కూడా అందిస్తున్నామని అన్నారు.
ఈ ప్రారంభోత్సవ కార్యక్రమంలో అమెరికన్ పెథాలజీ ఇన్స్టిట్యూట్ డైరెక్టర్ డాక్టర్ కమలాకర్ దినకర్,ఐఎంఏ రాష్ట్ర మహిళా విభాగం కార్యదర్శి డాక్టర్ లక్ష్మీ సౌజన్య, నంద్యాల గైనకాలజీ సొసైటీ అధ్యక్ష కార్యదర్శులు డాక్టర్ నాగమణి, డాక్టర్ వసుధ, కోశాధికారి డాక్టర్ సునీత, ఐ ఎం ఏ నంద్యాల మహిళా విభాగం అధ్యక్షురాలు డాక్టర్ కల్పన పాల్గొన్నారు.

## సదస్సులో ప్రసంగించిన వైద్య నిపుణులు

ఈ సదస్సులో గర్భాశయ క్యాన్సర్ కు సంబంధించిన వివిధ అంశాలపై ఉదయానందా క్యాన్సర్ ఆసుపత్రి క్యాన్సర్ శస్త్ర చికిత్స నిపుణులు డాక్టర్ సాయి ప్రణీత్, శాంతిరాం వైద్య కళాశాల గైనకాలజీ విభాగాధిపతి డాక్టర్ హిందుమతి, శాంతిరాం వైద్య కళాశాల రేడియాలజీ ప్రొఫెసర్ డాక్టర్ లలిత, బెంగళూరు ఫోర్టీస్ క్యాన్సర్ ఆసుపత్రి శస్త్ర చికిత్స నిపుణులు డాక్టర్ శ్రీకాంత్ రెడ్డి, హైదరాబాద్ అమెరికన్ పెథాలజీ ఇన్స్టిట్యూట్ డైరెక్టర్ డాక్టర్ కమలాకర్ దినకర్, ఉదయానంద మెడికల్ ఆంకాలజీ స్పెషలిస్ట్ డాక్టర్ సుస్మిత, ఉదయానంద లాప్రోస్కోపిక్ క్యాన్సర్ శస్త్ర చికిత్స నిపుణులు డాక్టర్ నాగ సుదర్శన్ రెడ్డి, ఉదయానంద రేడియోథెరపీ నిపుణులు డాక్టర్ సురేఖ రెడ్డి, ఉదయానంద గైనకాలజీ నిపుణురాలు డాక్టర్ గీతావాణి, కర్నూలు విశ్వభారతి వైద్య కళాశాల రేడియేషన్ క్యాన్సర్ విభాగం అధిపతి డాక్టర్ నిహారిక, ఉదయానంద రేడియేషన్ స్పెషలిస్ట్ డాక్టర్ సమీర్, ఉదయానంద పెయిన్ క్లినిక్ నిపుణులు డాక్టర్ సంపత్, డాక్టర్ పురోహిత్ మల్టీమీడియా ప్రజెంటేషన్ ద్వారా హాజరైన వైద్య ప్రతినిధులకు వివరించారు. ఉదయం నుండి సాయంత్రం వరకు జరిగిన సదస్సులో నంద్యాల, పరిసర ప్రాంతాల నుండి 300 మంది వైద్యులు ప్రతినిధులుగా పాల్గొన్నారు.